# ఆస్తి, ఖాళీ స్థల పన్నులు, నీటి మీటర్ చార్జీలు, చెల్లింపు కేంద్రాలు ఏర్పాటు చేశాం

### -కమిషనర్ కె.మయూర్ అశోక్..






బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 09.
గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాలతో పాటుగా నగరంలో మరో 6 ప్రాంతాల్లో అదనపు పన్ను చెల్లింపు కేంద్రాలను ఏర్పాటు చేశామని కమిషనర్ కె.మయూర్ అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరపాలక సంస్థకు బకాయి ఉన్న పన్నులను సకాలంలో చెల్లించడం ద్వారా నగరాభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలన్నారు. పన్ను చెల్లించడానికి అనువుగా భారత్ పేట సచివాలయం (140), ఎల్ఆర్ కాలనీ మెయిన్ రోడ్ లోని సచివాలయం (53), వసంతరాయపురంలోని సచివాలయం (148), గోరంట్ల వినాయకుని గుడివద్ద సచివాలయం (183), గుజ్జనగుండ్లలోని సచివాలయం (106), సుద్దపల్లి డొంకలోని సచివాలయం (26)ల్లో అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించామని తెలిపారు. అదనపు కౌంటర్లు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు, జిఎంసి మెయిన్ ఆఫీస్, సర్కిల్ కార్యాలయాల్లో కౌంటర్లు ఉదయం 8 నుండి రాత్రి 7 గంటల వరకు పని చేస్తాయని తెలిపారు.

# కోటప్పకొండలో మెగా సానిటేషన్ డ్రైవ్

### -ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 09: ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న తిరుణాళ్ళ ఏర్పాట్లను సోమవారం బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు.కోటప్పకొండలోని చిలకలూరిపేట మేజర్ వద్ద, శివ కుటుంబం ప్రాంతంలో, ఎర్ర చెరువు పరిసరాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. తిరుణాళ్ళకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున చెత్త తొలగింపు, తాగునీటి సదుపాయం, తాత్కాలిక మరుగుదొడ్లు, రోడ్ల శుభ్రత వంటి అంశాలను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు.
అదేవిధంగా భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మహాశివరాత్రి తిరుణాళ్ళను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పేర్కొన్నారు.

# చిలకలూరిపేట టిడ్కో గృహాల వద్ద ప్రమాదం

## -బైక్ ఢీకొని మహిళ మృతి





చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 09: చిలకలూరిపేట : పట్టణంలోని టిడ్కో గృహాల సమీపంలో 52 ఎకరాల ప్రాంతానికి ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా,యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం పొలానికి గడ్డి కోసం వెళ్తున్న షేక్ మహబూబ్ సుమారు 50 అనే మహిళను, ద్విచక్ర వాహనంపై వస్తున్న కామినేని బాలకృష్ణ (24) బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, అప్పటికే మహబూబ్ తీవ్ర గాయాలతో మృతి చెందినట్లు సిబ్బంది నిర్ధారించారు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బైక్ వాహనదారుడు బాలకృష్ణకు తల పగలటంతో 108 సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మృతురాలు మహబూబ్ భౌతిక కాయంతో పాటు, గాయపడిన బాలకృష్ణను చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ అడ్మిట్ చేసినట్టు తెలిపారు

# చిలకలూరిపేటలో ఏసీబీ దాడులు

### ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల పరార్



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 09:
చిలకలూరిపేట : పట్టణంలోని పంచాయతీ రాజ్ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ అధికారులు అకస్మాత్తుగా మెరుపు దాడులు నిర్వహించారు. పంచాయతీరాజ్ కార్యాలయంలోని ఏఈ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటంతో పట్టణంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ దాడుల వార్త దావానలంలా వ్యాపించడంతో ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోని దృశ్యం ఒక్కసారిగా ప్రభుత్వ ఉద్యోగులకు భయం పుట్టించింది.ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారన్న విషయం తెలియగానే, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందిలో వణుకు మొదలైంది. తదుపరి దాడులు ఎక్కడ జరుగుతాయో అన్న భయంతో పలువురు ఉద్యోగులు తమ కుర్చీలను ఖాళీ చేసి కార్యాలయాల నుంచి మాయమయ్యారు. పని ఒత్తిడి సాకుతో కొందరు, వ్యక్తిగత కారణాలతో మరికొందరు బయటకు వెళ్లగా, మరికొన్ని కార్యాలయాలు వెలవెలబోయాయి. గుండెల్లో ఏసీబీ దాడులు రైళ్లు పరిగెత్తించగా, సామాన్య ప్రజలు మాత్రం ఈ పరిణామాలపై చర్చించుకుంటున్నారు

# నిద్రమత్తులో ట్రాక్టర్ నడిపి డ్రైవర్ మృతి



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 09:
చిలకలూరిపేట : నిద్రమత్తులో ట్రాక్టర్ నడపడం ఒక ప్రాణాన్ని బలితీసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం జె. అగ్రహారం గ్రామానికి చెందిన కురువ హనుమంతు( 41) సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో గంగన్నపాలెం సమీపంలోని పోలేరమ్మ గుడి వద్ద ట్రాక్టర్ నడుపుతూ ఒక్కసారిగా నిద్రలోకి జారుకున్నాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ రోడ్డు పక్కకు దూసుకెళ్లడంతో, హనుమంతు కిందపడి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మరణించాడు. మృతునికి భార్య ఉల్తేమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి పథంలో కారంపూడి పట్టణం

### సిసి రోడ్ల శంకుస్థాపన లో పాల్గొన్న కూటమి నాయకులు

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల ఫిబ్రవరి 9
కూటమి ప్రభుత్వ హయాంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికి కారంపూడి పట్టణం మారిందని కూటమి నాయకులు వెల్లడించారు. కారంపూడి పట్టణంలో తోటబజార్ ఉన్న కాపుల వీధిలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు కింద రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్వహించబోయే సీసీ రోడ్లకు వారు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ .. కారంపూడి మండలం ప్రజలు గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని చూస్తున్నారని., అన్ని ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఎమ్మెల్యే జూలకంటి లు కట్టుబడి ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరి , మాజీ పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, పలిశెట్టి కొండ, పలిశెట్టి శ్రీను తదితరులు పాలుగోన్నారు.






# బాల్య వివాహాలు నిర్మూలనకు సహకరించండి

### -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపు







మచిలీపట్నం (పెన్ పవర్) ఫిబ్రవరి 9:
జిల్లాలో బాల్య వివాహాలు నిరోధించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ లో బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మహిళా శిశు సంక్షేమ శాఖ వారు వాసవ్య మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ వారు బాల్య వివాహ ముక్తి రధాన్ని ఏర్పాటు చేసారు. ఈ బాల్య వివాహ ముక్తి రధాన్ని జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ డి కే బాలాజీ జండా వూపి వాహనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం ఆలో ఐసీడీసీ పీడీ.యం.ఎన్ రాణి, డీసీపీవో బి. కిషోర్ , వి.యం. యం ప్రెసిడెంట్ బి.కీర్తి , రామానుజయ్య వి.యం. యం పీడీ యం. దివ్య , పిసి సి హెచ్. ఉష ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తసమ్మె..



బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 09.
సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ చట్టం ఎస్ పి ఈ యాక్ట్ 1976 ద్వారా సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులకు దేశవ్యాప్తంగా 10 లక్షల కు పైగా సభ్యులు అనేక చట్టాలను ను అమలు జరిగేలాగా చూసి ఉద్యోగ భద్రత చట్టబద్ధత కలిగించుకోగలిగాము. వర్క్ మెన్ పరిధిలోకి రారని గవర్నమెంట్ జీవో పాస్ చేయడం వారి యొక్క కార్మిక వ్యతిరేక నిర్ణయాలను పసుపుటంగా తెలియజేస్తుంది.
సమ్మె డిమాండ్స్...
నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలి కార్మిక చట్టాలను యధాతధంగా అమలు చేయాలి.
సేల్స్ కు సంబంధించిన వేధింపులు ఆపాలి ప్రదేశాలలో ఎటువంటి ఆంక్షలు ఉండకూడదు.
వ్యక్తిగత గోప్యతను దెబ్బతీసే డిజిటల్ విధానం విడనాడాలి.
ఈ కార్యక్రమానికి హాజరైన వారు కార్యదర్శి ఎస్.మల్లికార్జునరావు, ప్రెసిడెంట్ పి.రియాజ్,వైస్ ప్రెసిడెంట్ ఆర్. శివ రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14,15 తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్.

### -కరపత్రాలు ఆవిష్కరించిన ఆర్గనైజింగ్ కమిటీ.



భట్టిప్రోలు, పవర్ ఫిబ్రవరి,9:
మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో ఈనెల 14,15 తేదీలలో స్వర్గీయ పులికొండ రాధాకృష్ణ గుప్తా,కొసన సుబ్బారావు ఎన్ డి ఎస్ మెమోరియల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ ఇన్విటేషన్ పోటీలు జరుగుతాయని వాలీబాల్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు.స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానవ తేదీ ఉదయం నుంచి ప్రారంభమయ్యే ఈ పోటీలు ఫ్లడ్ లైట్స్ కాంతులతో పగలు, రాత్రి నిర్వహించబడతాయన్నారు.పోటీలకు ముఖ్య అతిథిగా జాతీయ అర్జున,ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇండియన్ వాలీబాల్ కోచ్ అరికపూడి రమణారావు విచ్చేస్తున్నట్లు వారు తెలిపారు.పోటీలలో విజేతలైన వారికి మొదటి బహుమతి గా రూ 25000 లు,రెండవ బహుమతి రూ 20,000 లు,మూడవ బహుమతి రూ 15000లు,నాలుగవ బహుమతి రూ 10000 లు అందిస్తారని ఇవి కాక క్రీడా ప్రతిభ కనపరిచిన నలుగురికి నగదు బహుమతులు ఇవ్వటం జరుగుతుందని వారు తెలిపారు.ప్రారంభం రోజు కృష్ణ..గుంటూరు జిల్లాల మహిళా వాలీబాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఉదయం 9 గంటలకు నిర్వహిస్తారని వారు తెలిపారు.ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులు పులికొండ మల్లికార్జునరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు అల్లాబక్షు, కన్వీనర్ కరీంశెట్టి సుబ్బారావు, కార్యదర్శి వంగర శేషగిరిరావు,షేక్ కరీముల్లా,గార్యాల వెంకటేశ్వరరావు,గల్లా వెంకట శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

